# స్వర్గం నుంచి వచ్చిన ఉత్తరం

సూరేపల్లి విజయ




ప్రియమైన నాన్నగారికి....

చిన్న వయసులోనే మీ ప్రేమాభిమానాలకు దూరమైన మీ బంటీ స్వర్గం నుంచి వ్రాయునది.

నాన్నగారూ... ప్రియమైన అమ్మకు కూడా రాయాలని అనిపించింది. కానీ మీరీ వుత్తరాన్ని అమ్మకు చూపిస్తే తను తట్టుకోలేదు ఇప్పటికే పుత్ర శోకంతో కుమిలి పోతున్న అమ్మ, నా వుత్తరం చూసి మళ్ళీ మళ్ళీ కన్నీళ్ళు గోదావరులు అయ్యేలా ఏడుస్తుంది. దయచేసి ఈ వుత్తరం అమ్మకు చూపించవద్దు నాన్న......

నాన్నగారూ.... మిమ్మల్ని ఇలా పిలుస్తుంటే నా మనసు పులకించిపోతోంది. కాన్వెంట్‌కు వెళ్ళొచ్చి 'డాడీ' అని పిలిచినప్పుడు కలగని ఆనందం, 'నాన్న' అని పిలుస్తుంటే కలుగుతుంది. ఆ జ్ఞాపకాలు నాకు పూర్తిగా గుర్తున్నాయి. ఇక్కడికి నేను వచ్చి ఎన్నాళ్ళు అయ్యిందో కూడా తెలియదు.

ఇక్కడ రాత్రుళ్ళు, పగళ్ళు లేవు. అంతా వెన్నెలే ఇక్కడి రోజులు, నెలలు, సంవత్సరాలు తెలియవు. యుగాలు మాత్రం గుర్తుంటాయి. మాకు ఆకలిదప్పులు వుండవు. కోపాలు, తాపాలు వుండవు. అంతా నిర్మలంగా వుంటుంది. ఇంద్రుడు మావయ్య నన్ను ప్రేమగా చూసుకుంటాడు. ఎవరి పనులు వాళ్ళు చేస్తూనే వుంటారు. నాకు ఏమీ తోచదు. ఎప్పుడూ మీరు, అమ్మా చెల్లి గుర్తుకు వస్తారు. చెల్లి పెరిగి పెద్దదయిందా? పెళ్ళయిందా? మీ ఆరోగ్యం ఎలా వుంది? అమ్మకు చూపు మందగించిందా? నా మీద బెంగతో ఇంకా చిక్కిపోయిందా?

ఇంద్రుడు మావయ్యతో మీ గురించి చెబితే నవ్వి అంతా లలాట లిఖితం.... అంతా మిధ్య అన్నాడు. ఇక్కడ వాళ్ళకు మరణాలు వుండవు. అందుకే వాళ్ళకు ప్రేమల గురించి తెలియదేమో....

నాన్నగారూ.... నాకు మీ దగ్గరకు వచ్చేయాలనిపిస్తుంది. ఎన్నాళ్ళయిందో నేను చ....చ్చి.....పో......యి? నేను లేని మన వూరు ఎలా వుంది?

మాస్టారు నా గురించి అడుగుతున్నారా? రోజూ నేను ప్రార్థన చెదివితే తప్ప పాఠాలు మొదలు పెట్టేవారు కాదు. నేను ప్రార్థన చదువుతుంటే నా కంఠం బావుంటుందట... ఒరేయ్ బంటీ నువ్వు ఏదో ఓ రోజు అమర గాయకుడవి అవుతావురా? అంటూ ఆనందపడే వాడు. ఆయన ఆశీస్సు సగం ఫలించి, అమరుడ్ని అయ్యాను.

## సునీల్‌కు భారీ పారితోషికం



పాత చిత్రాల్లో రేలంగి, రాజబాబు, రమణా రెడ్డి సూపర్ కమెడియన్లుగా ఉండేవారు. తరువాత బ్రహ్మానందం ఆ స్థానాన్ని ఆక్రమించాడు. సంవత్సరానికి 35 నుంచి 40 చిత్రాల్లో నటించి రికార్డు కూడా సృష్టించాడు. అయితే సినిమా ఫీల్డులో ఎవరెంత కాలం నిలబడతారో ఎవరూ చెప్పలేరు. 'నువ్వేకావాలి' చిత్రం ద్వారా పరిచయమైన సునీల్ ఆ తరువాత విడుదలైన నువ్వు నేను, మనసంతా నువ్వే, నువ్వు లేక నేను లేను, నువ్వు నాకు నచ్చావ్ వంటి చిత్రాలు వరుసగా సూపర్ హిట్ అవడంతో స్టార్ కమెడియన్‌గా పేరు తెచ్చుకున్నాడు. దీనితో సునీల్‌కు డిమాండ్ పెరిగి ఇంతకుముందు ఏ కమెడియన్ తీసుకోనంత పారితోషికం తీసుకుంటున్నాడు. ఒక్కో చిత్రానికి 5 నుంచి 10 లక్షలు నిర్మాతలే ఆఫర్ చేస్తున్నారట.

పాపం.... చెల్లి ఎలా వుందో... రోజా నాతో పోట్లాటే..... ఒరేయ్ అన్నయ్యా... ఆ చాక్లెట్ నాకివ్వరా అనేది. ఎంత తప్పు పని చేసానో.... ఇవ్వనని అనే వాడిని. అప్పుడు చెల్లికి చాక్లెట్స్ ఇచ్చినా బావుండేది. నేనంటే చెల్లెల్లుకు చాలా ప్రేమ నాన్న.... ఆ రోజు నా గొంతుకు ఏదో అయ్యిందని డాక్టర్లు చెప్పినప్పుడు పాపం..... ఏడ్చింది. అమ్మ అన్నం కలిపి తినమంటె.... అన్నయ్యకు అన్నం తినరావడం లేదు కదమ్మా.... నాకూ వద్దని ఏడ్చింది... మళ్ళీ జన్మంటూ వుంటే ఆ చెల్లెలకి మళ్ళీ అన్నయ్యగా పుట్టి రుణం తీర్చుకుంటాను.....


అన్నట్టు మీరు రోజా మాత్రలు సరిగ్గా వేసుకుంటున్నారా? ఇంకా నా గురించే.... ఆలోచిస్తూ, ఆ బెంగతో మంచం ఎక్కారా?

వద్దు నాన్నగారూ.... పుట్టిన ప్రతి మనిషి మరణించక తప్పదు. ఇవ్వాళ కాకపోతే రేపయిన మనం మరణించక తప్పదు. యమ ధర్మరాజు మావయ్య ఓ రోజు అమరావతికి వచ్చారు. మా అమ్మకు, నాన్నకు, చెల్లికి, నా వాళ్ళందరికీ దూరం చేసి నన్ను ఇక్కడికి ఎందుకు తీసుకొచ్చావని అడిగాను. నన్ను దగ్గరికి తీసుకొని, ఈ సృష్టిలో నేను నిమిత్త మాత్రుడ్ని కర్మానుసారం విధులు జరిగిపోతూ వుంటాయి. నీ ఆయుష్షు తీరింది అని చెప్పారు. నాకు ఏడుపు వచ్చింది.

బ్రహ్మ తాతయ్యనూ అడిగాను. తాతయ్య తాతయ్య..... నువ్వు మమ్మల్ని ఎందుకు పుట్టిస్తావు? ఎందుకు గిట్టిస్తావు? మాకు ప్రేమలూ, పాశాలు పెట్టి ఇలా ఎందుకు బాధ పెడతావని నిలదీసాను. చిరునవ్వు నవ్వి లలాట లిఖితం అన్నాడు. ఎవరూ నా చిన్న బుర్రకు అర్థమయ్యేలా చెప్ప లేదు. ఎవరు ఎన్ని చెప్పినా నాకు మాత్రం మీరు గుర్తుకు వచ్చినప్పుడల్లా ఏడుపొస్తుంది. మీతో కలిసి ఆడుకోవాలనిపిస్తుంది. అమ్మ ఒడిలో కూచోని గోరు ముద్దలు తినాలనిపిస్తుంది. ఆకలి దప్పికలు లేకుండా, కాలం తెలియకుండా ఇక్కడ బ్రతకడం బాధగా వుంది. కానీ మీ దగ్గరకు రాలేని అశక్తుడ్ని నాన్నగారు..... ఏడుస్తున్నారా? వద్దు నాన్నగారూ....

నేను ఏడిస్తే, నేను మారాం చేస్తే నన్ను మీ ఒడిలో కూచోపెట్టుకొని ఎన్నో కథలు చెప్పేవారు? ఎప్పుడూ కంట తడి పెట్టకూడదని చెప్పేవాళ్ళు. ఇంత ధైర్యాన్ని మాకు చెప్పిన మీరు కంట తడి పెట్టకూడదు. అన్నట్టు మా ఫ్రెండు గంగాధరం, పిలక శాస్త్రి, గోవర్ధనం ఎలా వున్నారు? వాళ్ళు పెద్ద వాళ్ళయ్యారా? ఎప్పుడైనా నన్ను గుర్తు చేస్తారా?

నాన్నగారూ......




నేను పుట్టక ముందు పిల్లలు లేరని మీరు ఎన్నో గుళ్ళు, గోపురాలూ తిరిగారు. ఎన్నో వ్రతాలు చేసారు. అమ్మ నేను పుట్టాక చెప్పింది. మీకు పెళ్ళయిన చాలా కాలానికి నేను పుట్టానట కదా.... అందుకే నేనంటే మీకు అంత ప్రేమ... నాకింకా బాగా గుర్తు నాన్నగారూ.... నేను తప్పటడుగులు వేస్తూ వుంటే, ఎక్కడ పడిపోతానేమో అని చెరో ప్రక్కన మీరు, అమ్మ నిలబడేవారు. మా బంటీ నడుస్తున్నాడని అందరితో గర్వంగా చెప్పేవారు. అన్నప్రాసన రోజు మీరెంత హడావిడి చేసారు. పెళ్ళి చేసినంత హడావిడి. నేను స్కూల్‌కు వెళ్ళిన రోజున పెద్ద పండుగే జరిగింది కదా నాన్నగారూ..... వూళ్ళో అందరూ పిల్లలు నడిచిపోతే నా పాదాలు కందిపోతాయని నన్ను రిక్షాలో పంపించేవాళ్ళు. మనూళ్ళో రిక్షాలో జమిందారుగారి అబ్బాయి తర్వాత వెళ్ళింది నేనే.

వేంకటేశ్వర స్వామి కోవెల, పక్కనే ఆనుకొని వున్న కోనేరు. ఆ కోనేట్లో నేను స్నానం చేస్తానని మారాం చేస్తే పెద్దయ్యాక చేయమని చెప్పేవాడివి. కానీ పెద్దవ్వకుండానే వెళ్ళిపోయాను. మీ అందరికీ దూరమయ్యాను. సముద్రం ఒడ్డున చిన్న చిన్న శంఖాలు ఏరుకోవడం, ఇసుకతో చిన్న చిన్న ఇళ్ళు కట్టడం, చెల్లెలితో ఆటలాడ్డం... ఎంత అందమైన జ్ఞాపకం... అన్నట్టు నాకు గజదొంగ గంగులు గుర్తున్నాడు నాన్నగారూ.... మన ఊళ్ళో వాళ్ళందర్నీ బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడు. మొన్న యముడి మామయ్యతో యమలోకం వెళ్ళి చూశాను. ముసలితనం వచ్చేసి వంగిపోయి వున్నాడు. నూనెలో వేయిస్తున్నారు. ఏం సాధించాడు.

మనిషికి మరణం తప్పదని తెలుసు... తెలిసినా ఇన్ని అకృత్యాలు, ఇంత స్వార్థానికి ఎందుకు ఒడిగడుతారో నని బాధేసింది. ఎంత సంపాదించినా, ఎన్ని మోసాలు, కుట్రలు చేసినా, ప్రపంచాన్ని ఆక్రమించుకున్నా, ప్రపంచానికి నియంత అయినా చచ్చిపోయాక ఆరడుగుల నేలపైనే పడుకుంటాడు. గాలిలో కలిసి, ఇక్కడికి చేరుకోక తప్పదు. అయినా ఈ వైషమ్యాలు ఎందుకు? దేవుడా! వాళ్ళకు విచక్షణను ఇవ్వు.... కర్మ ఫలమని, లలాట లిఖితమని వాళ్ళలో స్వార్థాన్ని మరింత పెంచి పోషించ వద్దు.... జ్ఞానాన్ని, మంచి మనసును అందించు ప్రభూ అని వేడుకోవా లనిపించింది. ఏమిటో నాన్నగారూ.... అన్నీ ఇలాంటి ఆలోచనలే.

ఎన్ని ఆలోచనలు నాలో మెదులు తున్నా, ఎప్పుడూ నన్ను అంటి పెట్టుకునే ఆలోచన మీరే. మిమ్మల్ని చూడాలని కోరికగా వుంది. అమ్మను, చెల్లిని అందర్నీ చూడాలని వుంది. ఆ రోజు నాకింకా బాగా గుర్తు. స్కూల్లో ప్రార్థన అయిపోగానే నా గొంతులో మంట. మాస్టారు కూడా కంగారుపడ్డారు. మన వూరి వైద్యులు వచ్చి, పట్నం తీసుకెళ్ళాలని చెప్పారు.

నన్ను మంచం మీద పడుకోబెట్టారు. నా చుట్టూ స్కూలు పిల్లలు నాతో రోజూ ఏదో గొడవ పెట్టుకునే గంగాధరం, పిలక శాస్త్రి కూడా నన్ను ఆ పరిస్థితిలో చూసి బావురమని ఏడ్చారు. పట్నం నుంచి నువ్వు తీసుకొచ్చిన డాక్టర్లు మిమ్మల్ని చాటుకు తీసుకువెళ్ళి లాభం లేదు అని చెప్పారు. అమ్మ ఏడుస్తోంది. చెల్లి తాయితే ఒకటే ఏడుపు.

ఆ క్షణం మీ అందర్ని చూస్తుంటే నాకు ఏమనిపించిందో తెలుసా నాన్నగారూ..... ఒక్క క్షణం నాకు గొంతు వచ్చి, నాకు బ్రతకాలని వుందని మీతో చెప్పాలనిపించింది. కానీ మాటలు పెగలడం లేదు.

మీ ఏడుపు లీలగా వినిపిస్తోంది. ఎవరో తులసి నీళ్ళు పోయమన్నారు. అమ్మయితే చిన్న పిల్లలా ఏడ్చింది. అప్పుడే నా కళ్ళు మూతలు ప.....డు......తు.....న్నా......యి... నా శరీరం తేలికైనట్టు అనిపించింది. నేను గాలిలో ఎగురుతున్నాను. మంచం మీద వున్న నా శరీరం మీద పడి మీరు ఏడుస్తున్నారు. నా ఆత్మపై నుంచి ఇదంతా చూస్తూనే వుంది కానీ నేనేలా ఓదార్చను. నాకు ప్రాణం లేదుగా నాకు రూపం లేదుగా... నాకు ప్రియమైన చెల్లిని. నాకు గోరుముద్దలు తినిపించే అమ్మను, మిమ్మల్నీ, మాస్టారిని, నా స్నేహితులను... అందర్నీ విడిచి పెట్టి నేను చ....చ్చి.....పో.....యా......ను... నా ఆత్మకూ ఏడుపు వచ్చింది. శూన్యంలో ఎగురుకుంటూ వెళ్ళిపోయాను. మీరు రోజూ ఏడుస్తూనే వుండడం శూన్యం నుంచే గమనించాను. నా ఫొటో దగ్గర కూర్చున్న అమ్మ నా ఫొటో వైపే చూస్తూ రోజుల తరబడి ఏడ్చిన దృశ్యం కనిపిస్తూనే వుంది. మీరైతే పిచ్చివాడిల్లా శూన్యంలోకే చూస్తూ వుండిపోయారు. చెల్లి నా పుస్తకాలు పట్టుకొని ఏడ్చింది.

ఇదంతా ఎలా మరిచిపోమంటారు నాన్నగారూ... నేను లేను.... కానీ నా జ్ఞాపకాలు మీ గుండెలో పదిలంగా వున్నాయని నాకు తెలుసు నాన్నగారూ....

నేను లేని ఈ రోజులు.... సంవత్సరాలు... మీ గుండెలో గూడు కట్టుకున్నాయని తెలుసు.

నాన్నగారూ....

మళ్ళీ జన్మంటూ వుంటే మీ కొడుగ్గానే పుట్టించమని ఆ దేవుళ్ళతో రోజూ మొర పెట్టుకుంటున్నాను.

నేను మరణించినా, నా జ్ఞాపకానికి మరణం లేదు నాన్నగారూ.... మీ గుండెల్లో గూడు కట్టుకున్న నా రూపమే అందుకు సాక్ష్యం. నా జ్ఞాపకాలు మీకు ఊరట ఇవ్వాలిగానీ, కంట తడి పెట్టించకూడదు.

నాకు ప్రమాణం చేయండి.... అమ్మను కంట తడి పెట్టనీయకండి. చెల్లెలిని ఓదార్చండి. మీరు గుండె దిటవు చేసుకోండి.

నేనెప్పుడైనా గుర్తుకు వస్తే ఆ ఒక్క క్షణం మాత్రం ఒకే ఒక కన్నీరు చుక్కతో నన్ను జ్ఞాపకం చేసుకోండి.

ఇక్కడ మీ జ్ఞాపకాలతో నేను కుశలమే... నాన్నగారూ.....

స్వర్గం నుంచి నేను రాసిన ఈ వుత్తరం మీ గుండె గదిలో భద్రపర్చండి. అమ్మని, చెల్లిని అడిగానని.... ఊహూ... మీరు ఓదారిస్తే చాలు.

వుంటాను నాన్నగారూ....

మీ మనసులో ఇంకా బ్రతికే వున్న

మీ బంటీ

❋


# ప్రియదత్త

## సకుటుంబ సచిత్రవార పత్రిక

**సంవత్సర చందా : పోస్టు ద్వారా రు.399/-**

**6 నెలల చందా : పోస్టు ద్వారా రు. 200/-**

**3 నెలల చందా : పోస్టు ద్వారా రు. 100/-**

**సంవత్సర చందా : ఏజెంట్ ద్వారా రు. 364/-**

**6 నెలల చందా : ఏజెంట్ ద్వారా రు. 182/-**

**3 నెలల చందా : ఏజెంట్ ద్వారా రు. 91/-**

**మీ చందా మొత్తాన్ని మనియార్డర్ ద్వారా కానీ, క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో కానీ చెన్నయ్‌లో చెల్లించేలా "ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్" పేర 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నయ్ - 600 004 చిరునామాకి పంపకోరుతున్నాము. చెన్నయ్‌లో ఉన్న వారు చెక్కు ద్వారా పంపవచ్చు.**

**- మేనేజర్**